


# నూజివీడులో సినిమా సందడి





**నూజివీడు, మేజర్ న్యూస్ :** నూజివీడు పట్టణంలో శుక్రవారం సినిమా సందడి నెలకొంది. పట్టణానికి చెందిన యువ దర్శకుడు బుర్రి సుధాకర్ దర్శకత్వ నేపథ్యంలో పల్లవి ప్రణవి ప్రొడక్షన్స్ ఆధ్వర్యంలో కాల గమనం అనే తెలుగు చిత్ర నిర్మాణానికి నూజివీడు శాసన సభ్యులు మేక వెంకట ప్రతాప్ అప్పారావు ఫస్ట్ క్లాప్ కొట్టారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ప్రతాప్ మాట్లాడుతూ నూజివీడుకు చెందిన వర్ధమాన దర్శకుడు సుధాకర్ దర్శకత్వంలో తెరకెక్కుతున్న కాల గమనం తెలుగు చలనచిత్రం ప్రపంచవ్యాప్తంగా ఘన విజయం సాధించాలని ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నేత నూతక్కి వేణుగోపాలరావు, లయన్స్ క్లబ్ ప్రతినిధి మరడ చెన్నారావు, దళిత జేఏసీ నేత నత్త నాగేశ్వరరావు, ప్రఖ్యాతిగాంచిన ప్రముఖ యూట్యూబర్స్, చిత్రంలో నటించే నటీనటులు, సాంకేతిక నిపుణులు పాల్గొన్నారు.

17
సూర్య
ఏలూరు జిల్లా, పశ్చిమ గోదావరి జిల్లా
శనివారం, 30 సెప్టెంబర్ 2023



# అందరికి ఉచిత ఆరోగ్య పరీక్షలు



**– ఆరోగ్య సురక్ష ప్రారంభించిన సిఎం జగన్**

**– జిల్లా కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్**

**ఏలూరు,మేజర్న్యూస్ :**జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం విజయవంతంగా నిర్వహించేందుకు ప్రతి ఒక్కరూ మమేకం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి అన్నారు.జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ముఖ్యమంత్రి క్యాంపుకార్యాలయంలో ముఖ్య మంత్రి వై.ఎస్. జగన్మోహన్ రెడ్డి శుక్రవారం ప్రారంభించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్లు, వైద్యాధికారులతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో ఆయన మాట్లాడుతూ గ్రామ స్థాయినుంచి జిల్లా కలెక్టర్ వరకు అందరూ ఈ కార్యక్రమంలో భాగస్వాములై వారి సహాయ సహకారాలు అందించాలన్నారు. ప్రతిపేదవాడికి మేము న్నామనే భరోసా కల్పించాలన్నారు. ఆరోగ్య సమస్యలు ఉన్నవారికి నయం అయ్యేవరకు తోడుంటామని ముఖ్యమంత్రి స్పష్టంచేశారు.ప్రతి గ్రామాన్ని సందర్శించి ప్రతిఒక్కరికి ఉచితంగా ఆరోగ్య పరీక్షలు జగనన్న ఆరోగ్యసురక్షద్వారా నిర్వహించడం జరుగుతుందన్నారు .

ఆరోగ్య సురక్ష కార్యక్రమం సమర్ధవంతంగా నిర్వహించేందుకు జిల్లాలకు ప్రత్యేక అధికారులను నియమిం చామన్నారు. ఈ వీడియో కాన్ఫరెన్స్కు ఏలూరు కలెక్టరేట్ వీడియోకాన్ఫరెన్స్ హాలు నుంచి జగనన్న ఆరోగ్య సురక్ష జిల్లా ప్రత్యేకాధికారి, జలవనరుల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శశిభూషణ్ కుమార్, జిల్లా కలెక్టర్ వె.ప్రసన్న వెంకటేష్, డిఎంహెచ్ఓ డా.శర్మిష్ట, జెడ్పి సిఇఓ కె.రవికుమార్, డిసిహెచ్ డా.పాల్ సతీష్ కుమార్, ఇన్ చార్జి డిఆర్ఓ సూర్యనారాయణరెడ్డి, ఏలూరు ఆర్డిఓ ఎన్.ఎస్.కె. ఖాజావలి, జిఎస్ డబ్ల్యుఎస్ నోడల్ అధికారి రమణ, వైద్య ఆరోగ్యశాఖ జిల్లా పోగ్రాం మేనేజరు జోషిరాయ్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రతి కుటుంబానికి జగనన్న ఆరోగ్య సురక్ష

**– సిఎం వీడియోకాన్ఫరెన్స్లో జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి**



**భీమవరం,మేజర్న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ప్రతికుటుంబం సద్వినియోగం చేసుకునేలా అన్నిచర్యలు తీసుకున్నామని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి తెలిపారు.శుక్రవారం రాష్ట్ర ముఖ్య మంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి తాడేపల్లి క్యాంపు కార్యాలయం నుండి వర్చువల్గా జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం ఏర్పాటు లపై అన్ని జిల్లాల కలెక్టర్లతో సమీక్షించారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని వర్చువల్గా శుక్రవారం రాష్ట్ర ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. స్థానిక జిల్లా కలెక్టరేటు వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టరు పి.ప్రశాంతి, జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి, సంబంధిత అధికారులు వీడియో కాన్ఫరెన్స్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టరు మాట్లాడుతూ జగనన్న ఆరోగ్య సురక్ష వంటి మంచి కార్యక్రమాన్ని ఇంత వరకు ఎప్పుడు చూడలేదని, ఇటువంటి కార్యక్రమంలో భాగస్వామ్యం అయినందుకు గర్వపడుతున్నానని ఆమె అన్నారు. జిల్లాలో 384 క్యాంపులు 43 రోజులు పాటు నిర్వహించేల ప్రణాళికను రూపొందిం చుకున్నామని ఆమె వివరించారు. క్యాంపులు విజయవంతంగా నిర్వహించేందుకు కావలసిన మెడిసిన్ తదితర కీట్లు వైద్య ఆరోగ్య శాఖకు చేరుకున్నాయని ఆమె తెలిపారు. జిల్లాలో అవసరాన్ని బట్టి ఎక్కువ శాతం పాఠశాలలు, కళాశాలలను ఎంపిక చేసుకోవడం జరిగిందని ఆమె తెలిపారు. రోగులకు మెరుగైన వైద్యం అందించేందుకు 175 డాక్టర్ల తో సిద్ధంగా ఉన్నామని జిల్లా కలెక్టర్ వివరించారు.

ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులను భాగస్వామ్యులను చేస్తున్నామని, ఇప్పటికే వారిని ఆహ్వానం పలికామని ఆమె తెలిపారు. ఈ వీడియో కాన్ఫరెన్స్ జిల్లా జాయింటు కలెక్టరు ఎస్. రామ్ సుందర్ రెడ్డి, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారి డా. డి మహేశ్వర రావు, డిసిహెచ్యస్ సూర్య నారాయణ, అదనపు బి భాను నాయక్, తదితరులు పాల్గొన్నారు.

## జబ్బు ఒకటి - వైద్యం మరొకటి

**– నరసాపురంలో డాక్టర్ నిర్వాకం**

**– ఉన్నతాధికారులను ఆశ్రయించిన మహిళ**



**నర్సాపురం, మేజర్ న్యూస్ :** సినిమాలో చూపించినట్లుగా జబ్బు ఒకటి అయితే, వైద్యం వేరొక దానికిచేస్తున్న సందర్భాలు నిజజీవితంలో కూడా తరచూ కనిపిస్తూనే ఉన్నాయి. ఇటువంటి సంఘటన నరసాపురంలో చోటు చేసుకుంది. స్థానిక చిన మామిడిపల్లికి చెందిన గాది ఆదినారాయణ కు ఫిస్టులా అనే వ్యాధి ఉంటే చైతన్య ఆసుపత్రి వైద్యులు డాక్టర్ దాసరి కృష్ణ చైతన్య ను సంప్రదించారు. అన్ని పరీక్షలు చేసిన అనంతరం ఫిస్టులా కాదు ఫైల్స్ అని ఆపరేషన్ చేయాలని డాక్టర్ తెలిపారు. తన భర్తకు ఫైల్స్ కాదు ఫిస్టులా ఉంది అని ఆదినారాయణ భార్య శివ గౌరీ డాక్టర్కి వివరించగా, అన్ని పరీక్షలు చేశాను. డాక్టర్ని నే నా నువ్వా, అని వ్యంగ్యంగా మాట్లాడినట్లు శివ గౌరీ తెలిపారు. స్థానిక బ్రాహ్మణ సమైక్య భవనంలో శుక్రవారం ఈ విషయాలను విలేకరులకు శివ గౌరీ వివరించారు. ఎంత చెప్పినా వినకుండా ఫైల్స్ కు ఆపరేషన్ చేసి పెద్ద మొత్తంలో డబ్బులు లాగారని ఆమె ఆరోపించారు. ఆపరేషన్ అనంతరం ఎన్నిసార్లు ఆస్పత్రికి తీసుకెళ్లిన చీము రక్తం కారటం తగ్గటం లేదని, డాక్టర్కు వివరించినట్లు ఆమె తెలిపారు. అనంతరం పాలకొల్లులోని ఓ ప్రైవేట్ ఆసుపత్రికి తీసుకు వెళ్ళగా ఆయన కూడా అన్ని పరీక్షలు చేసి ఆదినారాయణకు ఫైల్స్ కాదు ఫిస్టులాఅని నిర్ధారించి ఆపరేషన్ చేసినట్లు శివ గౌరీ తెలిపారు. తన భర్త కోలు కుంటున్నాడని, ఆరోగ్యం కుదుటపడిందని వివరించారు. ఆదినారాయణ బంధువులు డాక్టర్ కృష్ణ చైతన్యను సంప్రదించి ఫిస్టులా ఉంటే ఫైల్స్ ఆపరేషన్ చేశారేమిటి ఇది అన్యాయం అని అడగగా వారిపై డాక్టర్ దుర్భాసలాడి మీ దిక్కున్న చోట చెప్పుకోండి నేను మీకు సమాధానం చెప్పను అన్నట్లు శివ గౌరీ తెలిపారు.కాగా అధిక మొత్తంలో డబ్బులు వసూలు చేసి జబ్బు ఒకటి అయితే, వేరొక దానికి వైద్యం చేసి ఆర్థికంగాను, మానసికంగాను మమ్మల్ని కుంగ తీసిన డాక్టర్ కృష్ణ చైతన్య పై చర్యలు తీసుకుని న్యాయం చేయాలని, డిప్యూటీ డి ఎం అండ్ హెచ్ ఓ, జిల్లా కలెక్టర్, డీఎస్పీ, సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, సమాచార హక్కు సంఘంలను శివ గౌరీ ఆశ్రయించారు.

## చంద్రబాబు విడుదల కావాలంటూ ప్రత్యేక పూజలు



**పాలకోడేరు మేజర్ న్యూస్ :** తెలుగు దేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు నారా చంద్రబాబు నాయుడు అక్రమ అరెస్టను ఖండిస్తూ కడిగిన ముత్యంలా బైటకు రావాలని శృంగవృక్షం గ్రామంలో కనకదుర్గమ్మ ఆలయం దగ్గర ప్రత్యేక పూజలు నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే రామరాజు పాల్గొని జగన్ ప్రభుత్వం లేనిపోని అక్రమ కేసులు నారా చంద్రబాబు నాయుడు మీద పెట్టి హింసించటం సరికాదన్నారు చంద్రబాబునాయుడు కడిగిన ముత్యంలా బైటకు వస్తాడని తెలుగుదేశం కుటుంబ సభ్యులంతా ఆయన రాక కోసం ఎదురు చూస్తున్నారని అన్నారు నారా చంద్రబాబునాయుడు బైటకు రావాలని నర్సాపురం పార్లమెంట్ బీసీసీఎల్ అధికార ప్రతినిధి శ్రీ దుర్గ ఆధ్వర్యంలో అమ్మవారి గుడి దగ్గర 108 బిందెలతో జలం తీసుకుని గ్రామంలో ఉన్న శివాలయం వద్దకు కాలి నడకన జగన్ సైకో పోవాలి సైకిల్ రావాలి అంటూ నినాదాలతో పరమశివుడికి అభిషేకం చేసారు అనంతరం ఉండి జనసేన ఇంచార్జ్ జిత్తుగ నాగరాజు ఆధ్వర్యంలో జనసైనికులు వీర మహిళలు టిడిపి కార్యకర్తలు నాయకులు అందరితో కలిసి నందమూరి గురువు ఆంజనేయ స్వామి ప్రత్యేక పూజలు చేసి 101 టెంకాయలు కొట్టారు ఈ కార్యక్రమంలో నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ కుటుంబసభ్యులు జనసేన నాయకులూ వీరమహిళలు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# చంద్రబాబు దోచుకుంటే జగన్ పంచుతున్నారు





**– వాహన మిత్ర కార్యక్రమంలో డిప్యూటీ సీఎం 'కొట్టు'**

**తాడేపల్లిగూడెం,మేజర్న్యూస్:** అధికారాన్ని అడ్డం పెట్టుకుని చంద్రబాబు నాయుడు వందలు, వేల కోట్లు దోచుకుంటే రాష్ట్ర ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి ప్రజలకు కొన్ని లక్షల కోట్లు రూపాయలు వివిధ సంక్షేమ పథకాల రూపంలో పంచుతున్నారని రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి కొట్టు సత్యనారాయణ అన్నారు. తాడేపల్లిగూడెంలో శుక్రవారం జరిగిన వైయస్సార్ వాహన మిత్ర కార్యక్రమంలో ఉపముఖ్యమంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.

స్థానిక హౌసింగ్ బోర్డు ఎస్ వి ఆర్ సర్కిల్ వద్ద తాడేపల్లిగూడెం మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ డి.ఎస్.ఎస్. నాయక్ ఆధ్వర్యంలో శుక్రవారం జరిగింది.తాడేపల్లిగూడెం పరిసర ప్రాంతాల నుంచి పెద్ద ఎత్తున ఆటో కార్మికులు పాల్గొన్నారు. కొట్టు సత్యనారాయణ మాట్లాడుతూ చంద్రబాబు అవినీతికి పాల్పడిన స్కిల్ స్కాం, ఇన్నర్ రింగ్ రోడ్ స్కాం, రాజధాని భూములు స్కాం, ఫైబర్ నెట్ స్కాం ఇలా ఒక్కొక్కటిగా అనేక రకాల కుంభకోణాలు బయట పడుతున్నాయి అన్నారు. చంద్రబాబు అధికారంలోకి వచ్చిన మూడు నెలలకే స్కిల్ స్కామ్కు పాల్పడి 371 కోట్లు ప్రజాధనాన్ని దోచుకున్నాడని ఆరోపించారు. అనంతరం వైయస్సార్ వాహన మిత్ర లబ్ధిదారులకు 1 కోటి 28 లక్షల 40 వేల రూపాయలు చెక్కును అందజేసి, జండా ఊపి ర్యాలీని ప్రారంభించారు. హౌసింగ్ బోర్డు ఎస్విఆర్ సర్కిల్ నుంచి ప్రారంభమైన ఆటోలు, చిన్న కార్లు ర్యా,లీ తాడేపల్లిగూడెంలోని ప్రధాన రహదారి మీదుగా పెంటపాడు వరకు కొనసాగింది.ఈకార్యక్రమంలో మునిసిపల్ మాజీ వైస్ చైర్మన్ కర్రి భాస్కర్ రావు, చెన్నా జనార్దన్రావు, మాజీ జడ్పిటిసి ముప్పిడి సంపత్ కుమార్, వైకాపా యువజన నాయకులు కొట్టు విశాల్,ఆర్టీవో ఆఫీస్ ఏవో కెఆర్కెవర్మ, తాడేపల్లి గూడెం పట్టణం ఆటో యూనియన్ల ప్రెసిడెంట్ కె.వెంకటేశ్వరరావు, వైస్ ప్రెసిడెంట్లు అద్దంకి పురుషోత్తం, మద్దా శ్రీనివాసరావు, కోశాధికారి భాసంశెట్టి రామచంద్రరావు, వివిధ ఆటో యూనియన్ల ప్రెసిడెంట్లు అడబాల శ్రీనివాసరావు, గున్నేపల్లి సోమరాజు, నేకూరి లక్ష్మణరావు, మస్తాన్ వల్లి, అయినాల శ్రీను, కృష్ణ,వీరాస్వామి,ఆకినవెంకట్రావు, మద్దాలశివన్నారాయణ,డి.శ్రీనివాస రావు, రాపాకశ్రీను,పూలదుర్గారావు, పెద్దిరాజు తదితరులు పాల్గొన్నారు.

## బాలికపై అత్యాచారం చేసి, హత్య చేసిన కిరాతకుడు బాబాయి అరెస్టు



**భీమవరం,మేజర్న్యూస్:** భీమవరంలోమైనర్ బాలికపై అత్యాచారం చేసి హత్యచేసిన వరుసకు చిన్నాన్న అయిన ములుకు శివ (మావుళ్ళు) అనే వ్యక్తిని అరెస్టు చేసినట్లు జిల్లా ఎస్పీ యు రవి ప్రకాష్ తెలిపారు. శుక్రవారం స్థానిక భీమవరం వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో విలేకరుల సమావేశం ఏర్పాటు చేశారు. స్థానిక 7 వార్డులో లెప్రసీ కాలనీలో నివాసం ఉంటున్న ములుకు అంజి దుర్గ దంపతులకు 12 ఏళ్ల కుమార్తెతో నివాసం ఉంటున్నారు. కుమార్తె స్థానిక నూతన హైస్కూల్లో 7వ తరగతి చదువుతుంది. అయితే బాలిక తల్లిదండ్రులు నెల 26 తేదీన ఉపాధి నిమిత్తం కూలి పనికి వెళ్లారు. ఇంటికి వచ్చేసరికి కుమార్తె కనిపించకపోవడంతో చుట్టుపక్కల వెతికి తెలిసినవారి నీఆరాతీయగాఎవరు కనిపించలేదని చెప్పడంతో 27 తేదీన పోలీసులకు ఫిర్యాదు చేశారు. దీనితో వన్ టౌన్ పోలీస్ స్టేషన్లో మిస్సింగ్ కేసు నమో చేశారు. 28వ తేదీ వారి నివాసం ఉంటున్న ఇంటి వెనక వైపు జమ్ము తుప్పల్లో బాలిక మృతదేహాన్ని స్థానికులు గుర్తించారు. దీంతో బాలిక తల్లి దుర్గ ఇచ్చిన ఫిర్యాదు మేరకు హత్య కేసుగా నమోదు చేసి దర్యాప్తు చేసినట్టుఎస్పి తెలిపారు.ఏలూరు రేంజ్ డీఐజీ అశోక్ కుమార్,ఎస్పీ రవి ప్రకాష్ ఆధ్వర్యంలోడిఎస్పి మురళీకృష్ణ, భీమవరం డిఎస్పి శ్రీనాథ్, సిఐ శ్రీనివాస్ దర్యాప్తును కొనసాగించారు. దర్యాప్తులో బాలిక ఇంటి సమీపంలో ఉన్న బాలిక చిన్నాన్న ములుకు శివ అనే వ్యక్తి బాలికపై అత్యాచారం చేసి,ఎవరికైనాచెబుతుందని అపోహతో హత్య చేసి ఇంటి వెనక ఉన్న పొదల్లో పడేసినట్లు తెలిపారు.అయితే బాలిక తల్లిదండ్రులు పోలీసు వద్దకు వెళ్లారని తెలుసుకొని శివ భీమవరం డిప్యూటీ తాసిల్దార్ గ్రంధి పవన్ కుమార్ వద్ద లొంగిపోయాడు అని తెలిపారు. దీంతో శుక్రవారం అతన్ని అరెస్ట్ చేశామని తెలిపారు. ఏపీ డీజీపీ ఆదేశాలతో త్వరలో ఛార్జ్ షీట్ వేసి నిందితుడిని కఠినంగా శిక్షిస్తామని ఎస్పి రవి ప్రకాష్ వెల్లడించారు.

# సిఎం జగన్ చిత్ర పటానికి బేడ బుడగ జంగం సంఘస్తుల పాలాభిషేకం



**నరసాపురం రూరల్, మేజర్ న్యూస్ :** శాసనసభ సమావేశాల్లో బేడ బుడగ జంగం కులస్తులను ఎస్సీ జాబితాలో చేర్చాలని తీర్మానించడం, అనంతరం కేంద్ర ప్రభుత్వానికి పంపడం శుభ పరిణామమని ఎంబీసీ కార్పొరేషన్ చైర్మన్ పెండ్ర వీరన్న అన్నారు. శుక్రవారం మండలంలోని సీతారాంపురం గ్రామంలో బేడ బుడగ జంగం కులస్తులతో కలిసి ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఈ కులాలను ఎస్సీ జాబితాలో చేర్చాలని ఎన్నో ఏళ్లుగా పోరాటం చేస్తున్నట్లు, ఆకల జగన్మోహన్ రెడ్డి ద్వారా తీరబోతుందని అన్నారు.2004 ముందు ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో ఉన్న బేడా బుడగ జంగం కులస్తులు ఎస్సీలుగా కొనసాగే వారిని కొన్ని అనవార్య కారణాలువల్ల కొంతమంది కోర్టు ద్వారా ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో బేడా బుడగ జంగం కులస్తులకు కుల ధ్రువీకరణ పత్రాలు ఇవ్వకుండా అడ్డుకున్నారని అన్నారు. టిడిపి అధికారంలో ఉండగా తూతూ మంత్రంగా అమరావతిలో సభా కార్యక్రమం పెట్టి మోసం చేశారని ఆయన విమర్శించారు. ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి అధికారంలోకి వచ్చిన తర్వాత రాష్ట్రంలోనిబేడ బుడగ జంగం కులస్తులు సమస్యలను తెలుసుకొని బేడ బుడగ జంగం కులస్తులను ఆదుకోవడం కోసం ఇటీవల జరిగిన శాసనసభ సమావేశాల్లో తీర్మాలను ప్రవేశపెట్టి కేంద్రాన్ని పంపించడం రాష్ట్రవ్యాప్తంగా ఉన్న బేడా బుడగ జంగం కులస్తులకు స్వతంత్రం వచ్చిన రోజు అని అందుకు ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి,రాష్ట్ర సాంఘిక సంక్షేమ శాఖ మంత్రి మెరుగు నాగార్జున కి,రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరు ప్రసాద్ రాజుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదరాజును మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా బేడ బుడగ జంగం కులంలోని మహిళలు మాట్లాడుతూ, మా పిల్లలను చదివించుకుందామంటే కుల ధృవీకరణ పత్రం ఇచ్చేవారు కాదని ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం వల్ల పిల్లలను ఉన్నత చదువులు చదివిస్తమన్నారు.ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ దొండపాటి వెంకట్,ఆ సంఘ పెద్దలు కుమారి వెంకన్న, కస్తూరి మస్తాన్, ఆముదాల రమణ, కందుకూరి లక్ష్మి, కందుకూరి నాంచారమ్మ, నీలం వరలక్ష్మి , వంగలపూడి ఏసియా, పులపర్తి ప్రతాప్, నల్లి జై వరప్రసాద్, తమ్మిశెట్టి కస్తూరి రంగ, కొల్లాబత్తుల రవికుమార్, అడబాల అయ్యప్ప నాయుడు ,కొడేలీ వెంకట్రావు, తదితరులు పాల్గొన్నారు.

## శ్రీ మన్యం జగ్గమ్మ సత్రం పునర్నిర్మాణం

**– ప్రారంభించిన 'మండలి' ఛైర్మన్ మోషేన్ రాజు**



**పాలకొల్లు, మేజర్న్యూస్ :** స్థానిక మన్యం జగ్గమ్మ సత్రంపై అంతస్తు భవనాన్ని శాసనమండలి చైర్మన్ కొయ్యేమోషేన్రాజు ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పట్టణ ఆర్య వైశ్యులు అనేక గొప్ప దానాలు చేసి మంచి పేరు తీసుకువచ్చారని, పాలకొల్లు ప్రభుత్వ ఆసుపత్రికి 14 ఎకరాలు దానం చేసిన దాత ఇమిడి సత్యనారాయణ పేరు పెట్టకపోవడం విచారకరమని సీఎం జగన్ మోహన్ రెడ్డితో మాట్లాడి ప్రభుత్వా సుపత్రిగా ఆయన పేరు పెట్టిస్తానని హామీ ఇచ్చారు. అలాగే మన్యం జగ్గమ్మ సత్రంలో స్వీపర్గా పనిచేసిన అలిగి సీతమ్మ కు, రూ.4 లక్షల రూపాయలు చెక్కును శాసన మండలి అధ్యక్షులు కొయ్యేమోషన్ రాజు చేతులమీదుగా శుక్రవారం స్వయంగా అందజేశారు. ఆవిడ అనారోగ్య పరిస్థితి దృష్టిలో పెట్టుకుని ఈ సహా యాన్ని ప్రభుత్వం తరపున అందించినట్లు మన్యం జగ్గమ్మ సత్రం చైర్మన్ నంబూరి గంగా పవన్ తెలిపారు.

పాలకొల్లు నియోజకవర్గ వైఎస్ఆర్సిపి ఇన్చార్జ్ గుడాల గోపి, ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ, ఎస్సీ కమిషన్ సభ్యుడు చెల్లెం ఆనంద ప్రకాష్, గున్నం నాగబాబు, టీటీడీ పాలకమండలి సభ్యులు మేకా శేషుబాబు, పెద్ద గోపురం చైర్మన్ కోరాడ శ్రీనివాసరావు, డిటిడిసి బాబు తదితరులు పాల్గొన్నారు.

# స్వామినాథన్ మృతి వ్యవసాయ రంగానికి తీరని లోటు

**– సిపిఐ రాష్ట్ర నేత డేగా ప్రభాకర్**



**ఏలూరు, మేజర్ న్యూస్ :** అంతర్జాతీయంగా ప్రఖ్యాతిగాంచిన వ్యవ సాయ శాస్త్రవేత్త డాక్టర్ ఎంఎస్ స్వామినాథన్ మృతి వ్యవసాయ రంగానికి తీరని లోటని సిపిఐ రాష్ట్ర కార్యదర్శి వర్గ సభ్యులు డేగా ప్రభాకర్ శుక్రవారం ఒక ప్రకటనలో సంతాపం వ్యక్తం చేశారు. ఆహార భద్రతను సాధించడానికి విశేషంగా కృషిచేసిన గొప్పదార్శనికుడని కొనియాడారు.ఆహార ధాన్యాలలో మన దేశానికి స్వావలంబ నను అందించిన హరిత విప్లవ పితామహుడన్నారు. వ్యవసాయ రంగంలో పరిశోధనలకు మార్గదర్శకత్వం వహించి అత్యున్నత పురస్కారం పద్మ విభూషణ్ వంటి ప్రతిష్టాత్మక బిరుదును పొందారన్నారు. 1987లో వ్యవసాయ పరిశోధనలో అత్యున్నత పురస్కారం ప్రపంచ ఫుడ్ అవార్డు ఆయనను వరించిందన్నారు. స్వామినాథన్ కుటుంబ సభ్యులకు తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు.

## కొప్పర్రులో మహిళలకు చీరలు పంపిణీ



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** మండలంలోనికొప్పరు గ్రామంలో మాజీ ఉప సర్పంచ్ పోలిశెట్టి అమ్ములు మూడవ వర్ధంతి సందర్భంగా ఆయనవిగ్రహానికి పూలమాలవేసి పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు. శుక్రవారం జరిగిన ఈ కార్యక్రమం సందర్భంగా పలువురు మాట్లాడుతూ, అమ్ములు జీవించినంత కాలం పేదలకు సహాయంగానే ఉండేవారని, కులమతాలకు అతీతంగా ఆపదలో ఉన్న ఎంతోమందికి గుప్త దానాలు చేశారని చెప్పారు. ఎంపీటీసీ పత్తి సంపూర్ణ రామకృష్ణ,లక్ష్మీ రాంబాబు, పిప్పల లక్ష్మీసత్య, దారా బత్తుల హరి సాయి,పోలిశెట్టి సుబ్బలక్ష్మి దేవి, ముక్కు భవాని తాతాజీ,రావూరి సురేష్ కుమార్, పోలిశెట్టి కొండ, గంటా బన్ను,సంకు రమాదేవి, పిప్పళ్ళ సూర్యకుమారి,చిన్నమిల్లి వీరబాబు,పోలిశెట్టి గణేశ్వర రావు, తదితరులు ఈ కార్యక్రమంలో పాల్గొన్నారు.

## ఎంఐజి లేఔట్‌ను పరిశీలించిన జెసి



**ఏలూరు, మేజర్ న్యూస్ :** ఏలూరు శనివారపు పేటలో ఉన్న ఎంఐసి లేఔట్ కు సంబంధించి ల్యాండ్ ఎక్యుటేషన్ కోసం జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్య వేణి స్థల పరిశీలన చేశారు. శుక్రవారం ఏలూరు తాసిల్దార్ సోమశేఖర్‌తో కలిసి ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీకి సంబంధించిన ఎంఐజి లే అవుటుకు 17 సెంట్లు ల్యాండ్ ఎక్యూటేషన్ కోసం జెసి క్షేత్రస్థాయిలో స్థల పరిశీలన చేసి అధికారులకు తగు సూచనలు ఇవ్వడం జరిగింది. ఈ కార్యక్రమంలోరెవిన్యూ సిబ్బంది సర్వేరు తదితరులు పాల్గొన్నారు.

# పేదల సంక్షేమం కోసమే పథకాలు

### – ప్రభుత్వ విప్ ముదునూరి ప్రసాదరాజు

**నర్సాపురం, మేజర్ న్యూస్ :** పేదవాడి ఆర్థిక పరిస్థితులను మెరుగు పరిచేం దుకే రాష్ట్ర ప్రభుత్వం ఇన్ని పథకాలను ప్రవేశపెట్టి అర్హులకు అందిస్తుంది అని ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాదు రాజు అన్నారు. నియోజకవర్గానికి సంబంధించిన 2023౩24 సంవత్సరానికి గాను శుక్రవారం అల్లూరి కళ్యాణ మండపంలో జరిగిన వైయస్సార్ వాహన మిత్ర కార్యక్రమానికి రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ ముదునూరి ప్రసాద్ రాజు ముఖ్య అతిథిగా పాల్గొన్నారు . ముందుగా దివంగత నేత డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి జ్యోతి ప్రజ్వలన చేశారు. ఈసందర్భంగా మున్సిపల్ కమిషనర్ డా:కె. వెంకటేశ్వరరావు అధ్యక్షతన జరిగిన సభలో ఆయన మాట్లాడుతూ 2019, ఎన్నికల్లో ప్రకటించిన మేనిఫెస్టోలో భాగంగా వైయస్సార్ వాహన మిత్రపథకం2023౩24,సంవత్సరమునకుగాను రాష్ట్రవ్యాప్తంగా 2లక్షల 75వేల మంది ఆటో, టాక్సీ ,మాక్స్ క్యాబ్, వాహనదారులకు విజయవాడ విద్యా పురం స్టేడియంలో శుక్రవారం జరిగిన బహిరంగ సభ నుండి ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి బటన్ నొక్కి నేరుగా వారి బ్యాంకు ఖాతాల్లో జమ చేయడం జరిగిందన్నారు. నరసాపురం నియోజకవర్గంలో ఐదో విడత వైయస్సార్ వాహన మిత్ర ద్వారా 947 మంది లబ్ధిదారులకు రూ :95,లక్షలు లబ్ధి చేకూరి నట్లు ఆయన అన్నారు. గడిచిన నాలుగున్నర ఏ ళ్ళలో పాదయాత్రలో ఆటో డ్రైవర్లకు ఇచ్చిన మాట ప్రకారం ఐదు విడతలగా సంవత్సరానికి ఒక్కరికి రూ10 వేలు చొప్పున 4176, మంది వాహనదారులకు రూ:4.కోట్లు17, లక్షలు రూపాయలు వారి బ్యాంకు ఖాతాలో ఈరోజు జమ చేయడం జరిగిందని ఆయన అన్నారు. ఇది కాకుండా పేదవాడికి ఏ విధంగా సహాయం చేస్తే వారి స్థితిగతులు మెరుగుపడతాయి అనే ఆలోచనతో అమ్మ ఒడి, విద్యా దీవెన, వసతి దీవెన,రైతు భరోసా మత్స్యకార భరోసా చేయూత, రజకులకు, నాయిబ్రాహ్మణులకు, నేత కార్మికులకు, పాస్టర్లకు, లాయర్లకు, కుల మత ప్రాంతం పార్టీ లు తారతమ్యం లేకుండా అన్ని వర్గాల ప్రజలకు నరసాపురం నియోజకవర్గంలో 70 వేల కుటుంబాలకు గడిచిన నాలుగు సంవత్సరాల కాలంలో రూ :1500 కోట్లు ప్రభుత్వ పథకాలను అందజేసినట్లు ఆయన చెప్పారు. 1వ తేదీ తెల్లవారుజామున వాలంటీర్లు ఇంటికి వచ్చి పెన్షన్ అందిస్తున్నారు అన్నారు ఇంటింటికి వచ్చి రేషన్



అందజేయడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో నరసాపురం రాష్ట్ర ఎంబీసీ చైర్మన్ పెండ్ర వీరన్న, మున్సిపల్ కమిషనర్ డాక్టర్ కె.వెంకటేశ్వరరావు, మోటార్ వెహికల్ ఇన్స్పెక్టర్ ఎం.వెంకటేశ్వరరావు, ఏఎంసీ చైర్మన్ గుబ్బల రాధాకృష్ణ, నరసాపురం జడ్పిటిసి బొక్క రాధా కృష్ణ ,మొగల్తూరు జడ్పిటిసి తిరుమని బాబ్జి, మత్స్యకార సంఘంఅధ్యక్షుడుఅంద్రారాజు చల్లరావు,బర్రెశంకర్, వివిధ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు పాల్గొన్నారు.

## సుక్ పాల్ సింగ్ అక్రమ అరెస్ట్‌కు నిరసన





**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** జెట్టి గురునాథరావు కార్యాలయం వద్ద కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు నిరసన కార్యక్రమం చేపట్టారు. పంజాబ్ ఫ్లోర్ లీడర్ స్థానిక ఎమ్మెల్యే సుక్ పాల్ సింగ్ ఖైరా అక్రమ అరెస్టు నిరసిస్తూ రాష్ట్ర కిసాన్ సెల్ అధ్యక్షులు జెట్టి గురునాధరావు మాట్లాడుతూ భారత అత్యున్నత న్యాయస్థానం సుప్రీంకోర్టు సుక్పల్ సింగ్ కు ఊరట కలిగించిన, ఈడీ కేసు నుండి విముక్తి లభించిన ఆప్ నేతృత్వం లోని భగవత్ సింగ్ మాన్ సర్కార్ కక్ష సాధింపు చర్యలో భాగంగా సుక్ పల్ సింగ్ ని అరెస్టు చేశారని ఇది ప్రజావ్యతిరేకమనీ,ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజల వైపు పనిచేస్తున్న ప్రతిపక్ష పార్టీలపై, నాయకులపై, కక్ష సాధింపు చర్యలలో భాగమేనని ఆయన అన్నారు. సుక్పల్సింగ్ ఖైరా కు కాంగ్రెస్ శ్రేణులు అండగా ఉంటాయిని, వెంటనే ఆయన విడుదల చేయాలని డిమాండ్ చేశారు ఈకార్యక్రమంలో ముప్పిడి శ్రీనివాసరావు ముద్దాల ప్రసాద్, హీరా హకీం, గోపిశెట్టి ప్రసాద్, ప్రగళ్ళ పాటి కాశి, వీరవల్లి సోమేశ్వరరావు, తాడేపల్లి ఉమా, మొగిలినీడిశ్యాం,బండారు లక్ష్మణరావు, పిండి రాము, వసంతటి మంగరాజు, జీడిగంటి రామారావు, మద్దిపాటి శ్రీను, దున్న శివ, కొల్లి రామ సూరి రెడ్డి, వెంకటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## అనుమతిలేని లే-ఔట్లను ఉపేక్షించేది లేదు



**భీమవరం, మేజర్ న్యూస్ :** అనుమతిలేని లే–ఔట్లను ఎట్టి పరిస్థితుల్లో ఉపేక్షించరాదని జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి సంబంధిత అధికారులను ఆదేశించారు. శుక్రవారం స్థానిక కలెక్టర్ ఛాంబర్ నందు జిల్లా కలెక్టర్ పి.ప్రశాంతి ఏలూరు అర్బన్ డెవలప్మెంట్ అథారిటీ ప్లానింగ్ అధికారులు, జిల్లాలోని మునిసిపాలిటీల టౌన్ ప్లానింగ్ అధికారులతో సమావేశమై జిల్లాలోని వివిధ కేటగిరీల లే అవుట్లపై సమీక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కొత్తగా అక్రమ లేఔట్‌లు వేయడాన్ని నిరోధించడంతోపాటు, ఇప్పటికే గుర్తించిన అక్రమ లేఔట్లను తొలగించాలని ఆదేశించారు. ఐ.పీ.ఎల్.పి లేఅవుట్లు ఆమోదం పొందిన ప్రకారమే రూపొందించేలా పర్యవేక్షించాలన్నారు. ఎల్‌ఆర్‌ఎస్ లేఔట్లు రెగ్యులరైజేషన్ పై చర్యలు తీసుకోవాలన్నారు. గ్రామాల్లోని లేఔట్లపై జిల్లా పంచాయతీ అధికారితో కలిసి నివేదికను రూపొందించాలన్నారు. త్వరలో అప్రూవల్ లేవట్లను వెబ్సైట్ నందు ప్రజలకు అందుబాటులో ఉంచాలే సమాచారాన్ని సమర్పించాలని ఆదేశించారు. ఈ సమావేశంలో ఏఎల్.యు.డి.ఎ ప్లానింగ్ అధికా రులు సుధాకర్, సురేఖ, భీమవరం టి పి ఓ పి గౌర్, తణుకు, తాడేపల్లిగూడెం, పాలకొల్లు నరసాపురం టౌన్ ప్లానింగ్ అధికారులు వై శ్రీనివాస్, సీతారాం, వీరబ్రహ్మం, శేషగిరి, తదితరులు పాల్గొన్నారు.

## పారిశుధ్య కార్మికులకు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు

### – డిపిఓ శ్రీనివాస విశ్వనాథ్



**ఏలూరు,మేజర్‌న్యూస్ :** జగనన్న స్వచ్ఛ సంకల్పంలో సేవలందిస్తున్న పారిశుధ్య కార్మికుల సంక్షేమం విషయంలో ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించింది. రాష్ట్ర వ్యాప్తంగా జరుగుతున్న స్వచ్ఛత హీ సేవ కార్యక్రమంలో పారిశుధ్య కార్మికుల శ్రేయస్సు కోసం కార్యక్రమాలు చేపట్టమని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాలు జరిగింది చేస్తే జిల్లా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ కార్మికులు వారి కుటుంబ సభ్యులందరికి అక్టోబర్ 2, మహాత్మా గాంధీ జయంతి నాడు ప్రత్యేక ఆరోగ్య పరీక్షలు చేయించాలని జిల్లా పంచాయతీ అధికారికి, జిల్లా వైద్య శాఖ అధికారికి ఆదేశాలు జరిచేసారు. దీనిలో భాగంగా డిపిఓ శ్రీనివాస విశ్వనాధ్ తన కార్యాలయంలో పంచాయతీ కార్యదర్సులతో సన్నాహ సమావేశం ఏర్పాటు చేసి సిబ్బందికి పలు సూచనలు చేసారు. జిల్లా వ్యాప్తంగా జరగనున్న ఈ ప్రత్యేక ఆరోగ్య పరీక్ష కార్యక్రమంలో 27 మండలాల నుండి 1385 మంది పారిశుధ్య కార్మికులతో పాటు వారి కుటుంబ సభ్యులు కూడా పాల్గొననున్నారు.

## శ్రీనివాసపురం చవితి ఉత్సవాల్లో అపశృతి



**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** ఏలూరు జిల్లా, జంగారెడ్డిగూడెం మండలం శ్రీనివాసపురం లో వినాయక చవితి ఉత్సవాల్లో అపశృతి జరిగింది. ఉత్సవ విగ్రహానికి హారతి ఇస్తుండగా మండపానికి నిప్పు అంటుకుంది. మంటల్లో విగ్రహం పూర్తిగా దగ్ధమైంది. అనంతరం మంటలను గ్రామస్థులు అదుపులోకి తీసుకు వచ్చారు.

# ఏలూరు నగర సుందరీకరణకు ప్రత్యేక చర్యలు





### – రూ. 20 లక్షలతో నిర్మించిన వాటర్ ఫాల్‌ను జిల్లా కలెక్టర్‌తో కలిసి ప్రారంభం

**ఏలూరు, మేజర్ న్యూస్ :** ప్రభుత్వ పరంగా ఏలూరు నగరాన్ని సందరీకరించడానికి తమ వంతు కృషి చేస్తున్నట్లు మాజీ ఉప ముఖ్యమంత్రి, స్థానిక శాసన సభ్యులు ఆళ్ల కాళీకృష్ణ శ్రీనివాస్(నాని) తెలిపారు. శుక్రవారం స్థానిక జిల్లా పరిషత్ దగ్గర రూ. 20 లక్షలతో నూతనంగా నిర్మించిన వాటర్ ఫాల్ ను జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్, నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు తో కలిసి మాజీ ఉప ముఖ్యమంత్రి, స్థానిక శాసనసభ్యులుఆళ్లకాళీకృష్ణ శ్రీనివాస్(నాని) ప్రారంభించారు. ఈ సందర్బంగా ఆళ్ల నాని మాట్లాడుతూ ఏలూరు నగరాన్ని ప్రభుత్వ పరంగా సుందరీకరించడానికి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు మంజూరు చేసిన నిధులతో జిల్లా కలెక్టర్ వె. ప్రసన్న వెంకటేష్ ప్రణాళిక ప్రకారం ఏలూరు నగరంలో సుందరీకరణ పనులు చేపట్టినందుకు కలెక్టర్ కు అభినందనలు తెలియజేశారు. ఏలూరు నగర ప్రజలు మానసిక వికాసానికి, ఉల్లాసానికి,ఆనందానికి వాటర్ ఫాల్ ఎంతగానో ఆహ్లాదపరుస్తుందని అన్నారు. నగర ప్రజలకు మౌలిక వసతులు కల్పించడమే కాకుండా పేద ప్రజలకు అవసరమైన అన్నీ సంక్షేమ పథకాలనుఅమలుచేస్తున్నఘనతరాష్ట్ర ప్రభుత్వానిదేనన్నారు. ఈ కార్యక్రమంలో నగర డిప్యూటీ మేయర్లు నూకపెయ్యి సుధీర్ బాబు, గుడిదేశి శ్రీనివాస్, 32వ డివిజన్ కార్పోరేటర్ డా. బండారు సునీతా కిరణ్ కుమార్, మున్సిపల్ కార్పోరేషన్ ఇంజనీరింగ్ అధికారులు, కార్పోరేటర్లు, తదితరులు పాల్గొన్నారు.

# ప్రజాస్వామ్య విలువలను కాలరాస్తున్న వైసిపి

### – జనసేన నియోజకవర్గ ఇన్‌ఛార్జి బొలిశెట్టి శ్రీనివాస్

**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** ప్రజాస్వామ్య విలువలను వైసీపీ ప్రభుత్వం కాలరాస్తుందని జనసేన పార్టీ తాడేపల్లిగూడెం నియోజక వర్గం ఇంచార్జ్ బొలిశెట్టి శ్రీనివాస్ అన్నారు. జన సైనికుడు మైలవరపు రాజా అక్రమ అరెస్టును ఖండిస్తూ ఆందోళన చేశారు. పారిశుధ్య కార్మికులంటూ తెల్లవారుజామునే తలుపులు తట్టి ఇంటిలోని వారందరినీ మేల్కొల్పి మేము పోలీసులము, మచిలీపట్నం నుండి వచ్చామని రాజాతో సంప్రదించారు. ఇదే క్రమంలో కొణిదెల నాగేంద్రబాబుకి ఫోన్ చేసిన రాజా, పోలీసు ఉన్నతాధికారులకు ఫోన్ ఇచ్చిన క్రమంలో వారు నాగేంద్రబాబుతో మాట్లాడుతూ ఉండగా మైలవరపు రాజా సంఘటన స్థలం నుండి బయటకు వెళ్లిపోయాడు. ఈ సందర్భంగా బొలిశెట్టి శ్రీనివాస్ మాట్లాడుతూ సోషల్ మీడియాలో వైసీపీ నాయకుల పై దుష్ప్రచారం చేశారనే నెపంతో రాజాను అరెస్టు చేసేందుకు పోలీసులు మోహరించారు.

తెల్లవారు జామున రాజా ఇంటిలో చొరబడి అందర్నీ భయభ్రాంతులకు గురి చేసే విధంగా మచిలీపట్నం ఎస్సై, కానిస్టేబుల్ వ్యవహరించి ఎటువంటి నోటీసులు లేకుండా అరెస్టు చేయడానికి సిద్ధపడటం సరికాదన్నారు. మచిలీపట్నం నుండి వచ్చిన పోలీస్ సిబ్బంది ఒక దశలో పట్టణ పోలీస్ సహాయం కోరగా పట్టణ ఎస్సై జి జె ప్రసాద్ వారి సిబ్బంది సంఘటన స్థలానికి వెళ్లి అక్కడ పరిస్థితిని



సమీక్షించారు. ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అధ్యక్షులు వర్తనపల్లి కాశి, మండల అధ్యక్షులు పుల్ల బాబి, రూరల్ మండలం అడపా ప్రసాద్, లైనింగ్ కమిటీ సభ్యులు అడబాల నారాయణమూర్తి సోమశంకర్, నేలపాల దినేష్, సజ్జా సుబ్బు, యంత్రపాటి రాజు, కేశవభట్ల విజయ్, మద్దాల మణికుమార్ మద్దాల మణికుమార్, గుండుమోగుల సురేష్, మాదాసు ఇందు, అడ్డగర్ల సురేష్, వీర మహిళలు వెజ్జు రత్నకుమారి, పెనుబోతుల సోమలమ్మ, మద్దుల చిన్ని, మధుమతి తదితరులు ఉన్నారు.

## రోడ్డుపై ఇద్దరి మధ్య ఘర్షణ : ఒకరు మృతి



**ఆగిరిపల్లి, మేజర్ న్యూస్ :** మండల పరిధి నెక్కలు గొల్లగూడెం గ్రామంలో గురువారం రాత్రి కనసనపల్లి గ్రామానికి వెళ్లే దారిలో (యాదవ బజారు )సిమెంటు రోడ్డుపై సాదం కొండలు అలియాస్ ఏడుకొండలు నిలబడి ఉండగా, అక్కడికి మోటార్ సైకిల్ పై వచ్చిన, అదే గ్రామానికి చెందిన ఉలం గోపి అనే వ్యక్తి దారిలోంచి పక్కకు తప్పుకో అని గొడవపడి, పక్కనుండి వెళ్ళమన్న సాదం ఏడుకొండలును నెట్టివేయగా, సాధం ఏడుకొండలు సిమెంటు రోడ్డుపై పడి తల వెనుక భాగం గట్టిగా ఢీ కొనగా అక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయినట్లు, బంధువుల సహాయంతో చికిత్స నిమిత్తం, విజయవాడ గవర్నమెంట్ ఆసుపత్రికి తరలించగా, అక్కడ చికిత్స పొందుతూ శుక్రవారం (నిన్న) ఉదయం చనిపోయినట్లు, సాధం ఏడుకొండలు (మృతుడు) భార్య శివ నాగమణి ఇచ్చిన ఫిర్యాదు పై ఆగిరిపల్లి ఎస్సై ఎన్ చంటిబాబు కేసు నమోదు చేయగా, నూజివీడు రూరల్ సీఐ పి. బాల సురేష్ సంఘటన స్థలాన్ని శుక్రవారం పరిశీలించి, దర్యాప్తు చేయుచున్నారు. కొండలు (మృతుడు) నిలబడి ఉండగా అక్కడికి మోటార్ సైకిల్ పై వచ్చిన, అదే గ్రామానికి చెందిన ఉలం గోపి అను వ్యక్తి దారిలోంచి పక్కకు తప్పుకో అని గొడవపడి, పక్కనుండి వెళ్ళమన్న సాదం ఏడుకొండలును నెట్టివేయగా సదరు సాధం ఏడుకొండలు సిమెంటు రోడ్డుపై పడి తల వెనుక భాగాన గుద్దుకోగా, అక్కడే అపస్మారక స్థితిలోకి వెళ్లిపోయినట్లు, బంధువుల సహాయంతో చికిత్స నిమిత నిమిషాలకు చనిపోయినట్లు సాధం ఏడుకొండలు భార్య శివ నాగమణి ఇచ్చిన ఫిర్యాదు పై కేసునమోదు చేసినట్లు ఆగిరిపల్లి ఎస్సై ఎన్ చంటిబాబు తెలిపారు. నూజివీడు రూరల్ సీఐ పి బాల సురేష్ శుక్రవారం సంఘటన స్థలాన్ని పరిశీలించి, కేసు దర్యాప్తు చేస్తున్న నారని ఎస్సై అన్నారు.

# అర్హులందరికీ సంక్షేమ పథకాలు

### – కృష్ణయపాలెంలో రెండో రోజు గడపగడపకు....



**తాడేపల్లిగూడెం, మేజర్ న్యూస్:** తాడేపల్లిగూడెం రూరల్ మండలం కృష్ణయ్యపాలెం గ్రామంలో రెండో రోజు శుక్రవారం కూడా గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం కొనసాగింది. తొలి రోజు గురువారం వర్షం కారణంగా కార్యక్రమానికి అంతరాయం కలిగింది. తిరిగి రెండో రోజు కార్యక్రమాన్ని కొనసాగించారు. గ్రామానికి చేరుకున్న రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి (దేవదాయ ధర్మాదాయశాఖ) కొట్టు సత్యనారాయణ తొలుత డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్, డాక్టర్ వైయస్ రాజశేఖర్ రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. అనంతరం గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమాన్ని నిర్వహించారు. గ్రామంలో కుటుంబాల వారీగా వైసిపి ప్రభుత్వంలో జగనన్న సంక్షేమ పథకాల ద్వారా చేకూరిన ఆర్థిక లబ్ధిని వివరించారు. ఈ సందర్భంగా ఆయన జగనన్న పరిపాలన ఎలా ఉంది? గతంలో ఎప్పుడైనా ఇన్ని పథకాలు, ఇంత డబ్బులు వచ్చాయా? అని లబ్ధిదారులను ప్రశ్నించారు.

వారు దానికి సమాధానం ఇస్తూ గతంలో ఎప్పుడు ఇన్ని పథకాలు రాలేదని, ఇలా ఆర్థిక లబ్ధి చేకూరలేదని, జగనన్న పరిపాలన బాగుందంటూ సమాధానం ఇచ్చారు. అన్నింటికి అతీతంగా అర్హత ప్రామాణికంగా అర్హులందరికీ సంక్షేమ పథకాలను ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి అందిస్తున్నారని డిప్యూటీ సీఎం కొట్టు సత్యనారాయణ ఈ సందర్భంగా తెలియజేశారు.

ఈ కార్యక్రమంలో మాజీ జడ్పిటిసి ముప్పిడి సంపత్ కుమార్, మండల వైకాపా ప్రెసిడెంట్, కొమ్ముగూడెం సొసైటీ చైర్మన్ వెలిశెట్టి నరేంద్ర కుమార్, నవాబుపాలెం సొసైటీ చైర్మన్ జడ్డు హరిబాబు, వైకాపా నాయకులు కొట్టు విశాల్, వెలనాటి సత్తిబాబు, రాజా త్రినాధ్, మునగాల బాబ్జి, బొద్దాని శ్రీనివాస్, తమ్మిశెట్టి చుక్కయ్య, కృష్ణాయపాలెం గ్రామ వైకాపా నాయకులు కంటమని సత్యనారాయణ, గజ్జరపు రామకృష్ణ, వెలగమూర్తి, నక్క గంగాధరరావు, షేక్ సయ్యద్ భాష, తాడేపల్లి పండు, గారపాటి చిట్టిరాజు, పుట్ట ఉమామహేశ్వర రావు తదితరులు పాల్గొన్నారు.

## ధాన్యం కొనుగోలు కోసం రైస్ మిల్లులు పరిశీలన



**ముదినేపల్లి , మేజర్ న్యూస్ :** ఈ ఖరీఫ్ సీజన్ లో రైతుల వద్ద ధాన్యం సేకరణ కోసం పలు రైస్ మిల్లులను ఎంపీడీవో పి మల్లేశ్వరి పరిశీలించారు. ఈ సందర్భంగా పెదపాలపర్రు చంద్రావతి రైస్ మిల్లు, పెయ్యేరులో శ్రీరామ రా బాయిల్డ్ రైస్ మిల్లులను పరిశీలించారు. రైతులకు ఎటువంటి అసౌకర్యం లేకుండా రైస్ మిల్లులు ధాన్యాన్ని సేకరణ, కొనుగోలు కేంద్రాల ఏర్పాటుకు అనుమతులు ఇచ్చినందుకు ఎంపీడీవో పరిశీలించారు.


సూర్య

పశ్చిమ గోదావరి

శనివారం, 30 సెప్టెంబర్ 2023




# హరిత విప్లవ పితామహులు స్వామినాథన్ మృతికి సంతాపం



ఏలూరు, మేజర్ న్యూస్ : హరిత విప్లవ పితామహుడు, ప్రఖ్యాత వ్యవసాయ శాస్త్రవేత్త, జన్యుశాస్త్ర నిపుణుడు, పద్మవిభూషణ్ డాక్టర్ ఎం.ఎస్. స్వామినాథన్ మృతికి ఆంధ్రప్రదేశ్ గ్రంధాలయ సంఘం జిల్లా శాఖ ప్రగాఢ సంతాపాన్ని, ఆయన కుటుంబ సభ్యులకు సానుభూతిని తెలియజేశారు. ఈ సందర్భంగా సంఘం ప్రధాన కార్యదర్శి ఎల్.వెంకటేశ్వరరావు మాట్లాడుతూ వ్యవసాయ రంగంలో దేశానికి విశేష సేవలు అందించారని,ఆహార రంగంలో స్వయం సమృద్ధి సాధించేందుకు ఆకలిని,పేదరికాన్ని పారద్రోలటానికి ఆయన ఎన్నో పరిశోధనలు చేసి అధిక దిగుబడి ఇచ్చే అనేక రకాల వంగడాలను రైతాంగానికి అందించారని,రైతుల పక్షాన నిలిచిన గొప్ప శాస్త్రవేత్త డాక్టర్ ఎం.ఎస్.స్వామినాథన్ అంటూ వారికి నివాళులు అర్పించారు.

# కొప్పాక ప్రభుత్వ పాఠశాలలో నా మట్టి -నా దేశం



పెదవేగి మేజర్ న్యూస్ : ప్రభుత్వ ఆదేశానుసారం కొప్పాక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో శుక్రవారం "నా మట్టి – నా దేశం (మేరా మిట్టీ– మేరాడేనె )కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్ర మంలో భాగంగా అమృత కలశయాత్ర, శిలాఫలక ప్రతిష్ఠ" ఘనంగా నిర్వహించారు. పాఠశాల విద్యార్థులు జాతీయ నాయ కుల వేషధారణలో అందర్నీ అలరించారు. దేశభక్తికి సంబం ధించిన నినాదాలు చేస్తూ విద్యార్థులతో గ్రామంలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపా ధ్యాయులు ఆర్ శైలజ గ్రామ పెద్దలు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# ఆరోగ్యవంతమైన సమాజం కోసం కృషి చేయాలి



**– జిల్లా జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి**

**ఏలూరు, మేజర్ న్యూస్ :** ప్రజలకు ఆరోగ్యం పోషణ సంబంధిత అంశముల పై అవగాహనపరచి "ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం కొరకు కృషి చేయాలని జిల్లా జాయింట్ కలెక్టర్ బి. లావణ్యవేణి అన్నారు. శుక్రవారం స్థానిక కలెక్టరేట్ గోదావరి సమావేశ మందిరంలో మహిళా శిశు సంక్షేమ శాఖ మరియు మహిళా కమీషన్ ఆధ్వర్యంలో "పోషణ మాసోత్సవం"లో భాగంగా "ఆరోగ్యవంతమైన సమాజం, అలాగే అక్షరాస్యత గల భారతదేశంగా స్వసంపన్నమైన దేశం" అనే అంశములపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో ఏలూరు జోన్ పరిధిలో గల ఉమ్మడి పశ్చిమ, కృష్ణా, తూర్పు జిల్లాలో పరిధిలో గల సి.డి.పి.ఓ.లు, పర్యవేక్షకులు, పోషణ అభియాన్ సిబ్బంది పాల్గొన్నారు. ఈ కార్యక్రమానికి అధ్యక్షత వహించిన జాయింట్ కలెక్టర్ బి.లావణ్యవేణి మాట్లాడుతూ పోషణ అభియాన్‌లో భాగంగా ప్రతీ సంవత్సరం నిర్వహించే అవగాహన సమావేశాల ద్వారా ప్రజలకు ఆరోగ్యం, పోషణ సంబంధిత అంశముల పై ప్రజలను మరింత చైతన్యం చేయాలన్నారు. ఏలూరు మహిళా శిశు సంక్షేమశాఖ ప్రాంతీయ సంయుక్త సంచాలకులు ఉమారాణి మాట్లాడుతూ పోషకాహార లోపం వల్ల చిన్నారుల్లో అభివృద్ధి ఆగిపోయి ఆరోగ్యవంతమైన సమాజం నిర్మాణం ఏర్పాటుచేయడంలోవెనుకబడు తున్నామ న్నారు. డాక్టర్ కె.అరుణ ప్రొఫెసర్ తమ సందేశం లో సమాజ అభివృద్ధిలో విద్య, ఆరోగ్యం, పోషణ ఎంతో ప్రాముఖ్యతను కలిగి ఉన్నాయని వాటిపై క్షేత్రస్థాయిలో కార్యకర్తలు మరింత కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మహిళా కమీషన్ సెక్షన్ ఆఫీసరు శైలజ, కాకినాడ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ కే. ప్రవీణ, కృష్ణ జిల్లా ప్రాజెక్ట్ డైరెక్టర్ సువర్ణ, సెక్షన్ ఆఫీసర్, ఎ.పి. ఉమెన్స్ కమీషన్ సెక్షన్ ఆఫీసర్ యస్.వి.యస్. శైలజ, నోడల్ అధికారి స్వరాజ్యలక్ష్మి, ఏలూరు జిల్లా ఇంచార్జి పి.డి.విజయలక్ష్మి, సి.డి.పి.ఓ.లు కార్యకర్తలు, పర్యవేక్షకులు తదితరులు పాల్గొన్నారు.

# నేటి నుండి జగనన్న ఆరోగ్య సురక్ష



**ముదినేపల్లి , మేజర్ న్యూస్ :** ఈనెల 30 నుండి జగనన్న ఆరోగ్య సురక్ష ప్రక్రియ గ్రామాలలో నిర్వహించే వివరాలు ఎంపిడివో పి మల్లేశ్వరి తెలిపారు. మండలంలో దేవపూడి , గురజ , ముదినేపల్లి పిహెచ్సి , విహెచ్సి ల పరిధిలో వైద్య సిబ్బంది ప్రతి గ్రామపంచాయతీ పరిధిలో కార్యక్రమాలు నిర్వహించనున్నారు. ఈనెల 30న చిగురుకోట , అక్టోబర్ 3న ఊటుకూరు , 4న అల్లూరు , 5న పేరూరు , 6న పెదగొన్నూరు , 9న సింగరాయపాలెం , 11న వాడవల్లి , 12న వైవాక , 16న కోడూరు, 17న బొమ్మనంపాడు, 18న పెయ్యేరు , 19న పెనుమల్లి, 20న వడాలి , 2న శ్రీహరిపురం , 25న వణుదుర్రు , 26న పెదపాలపర్రు, 28న కొర్రగుంటపాలెం, 30న మదినేపల్లి గ్రామాలలో గ్రామపంచాయతీ స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో వైద్య శిబిరాలు నిర్వహిస్తారని ముదినేపల్లి, గురజ, దేవపూడి వైద్యులు శాంతిశ్రీ , తరణి , మధుసూదనరావు , వినయ్ కుమార్ , శ్వేతచంద్రిక , స్వాతి లతోపాటు జిల్లాస్థాయి వైద్య బృందం వైద్య సేవలు అందిస్తారని ఈ అవకాశాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పెట్రోల్ బంక్ స్థలం పరిశీలించిన జెసి లావణ్య వేణి



**కైకలూరు, మేజర్ న్యూస్ :** కైకలూరు మండలం పల్లివాడ గ్రామం లో నూతనంగా నిర్మిస్తున్న బిపిసిఎల్ పెట్రోల్ బంక్ ఏర్పాటుకు స్థలం పరిమిషన్ కోసం దరఖాస్తు చేసుకున్న స్థలాన్ని జిల్లా జాయింట్ కలెక్టర్ బి లావణ్య వేణి డీఎస్ఓ ఆర్ఎస్ఎస్ రాజు, తాసిల్దార్ మురళితో కలిసి క్షేత్రస్థాయిలో స్థలం పరిశీలించిన అధికారులు తగు సూచనలు ఇచ్చినారు. ఈ కార్యక్రమంలో రెవెన్యూ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పదవిని భాధ్యతగా భావిస్తాను

**– వైసిపి మహిళా అధ్యక్షురాలు తుమరాడ స్రవంతి**



**ఏలూరు, మేజర్ న్యూస్ :** "తన పనితీరుపై ఎంతో నమ్మకం ఉంచి, ఏలూరు క్లస్టర్ 3 మహిళా అధ్యక్షురాలిగా నియమించిన రాష్ట్ర మాజీ ఉపముఖ్యమంత్రి, ఏలూరు ఎమ్మెల్యే, ఏలూరు జిల్లా వైఎస్సార్ సిపి అధ్యక్షులు ఆళ్ల నాని ఆశయాలకు అనుగుణంగా, వారి అడుగుజాడల్లో పార్టీ బలోపేతానికి అహర్నిశలు మరింత కృషి చేస్తానని" ఏలూరు కార్పొరేషన్40వ డివిజన్ కార్పొరేటర్, వైయస్సార్ సిపి ఏలూరు క్లస్టర్ –3 మహిళాఅధ్యక్షురాలు తుమరాడ స్రవంతి తెలిపారు. శుక్రవారం ఉదయం ఏలూరు శ్రీరామ్ నగర్లోని రాష్ట్ర మాజీ డిప్యూటీ సీఎం క్యాంపు కార్యాలయంలో ఆళ్ల నాని ని జిల్లా కోశాధికారి, క్లస్టర్3 అధ్యక్షులు మంచెమ్ మైబాబు, యూత్ ప్రెసిడెంట్ ఈదుపల్లి పవన్ లతో కలిసి తుమరాడ స్రవంతి మర్యాద పూర్వకంగా కలిసి పుష్పగుచ్ఛం అందించారు. క్లస్టర్3 మహిళా అధ్యక్షురాలుగా తనని నియమించడం పట్ల కృతజ్ఞతలు తెలిపారు. ఆళ్ల నాని సహకారంతో పార్టీ బలోపేతానికి, మహిళా సమస్యల పరిష్కారానికి మరింత కృషి చేయనున్నట్లు శ్రవంతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ షేక్ నూర్జహాన్ పెదబాబు, మహిళా సమాఖ్య–2 అధ్యక్షురాలు అమీనా అన్సారీ, సెక్రటరీ సరిత, వైఎస్సార్ సిపి నాయకులు సామంతుల లక్ష్మణ్ రావు తదితరులు పాల్గొన్నారు.

# జగనన్న సురక్ష వల్ల పేదలకు ఎంతో మేలు



**నర్సాపురం రూరల్, మేజర్ న్యూస్ :** జగనన్న సురక్ష ద్వారాఇంటింటికి వెళ్లి సర్వే చేపట్టటం పేద ప్రజలకు ఎంతో మేలు జరుగుతుందని య ర్రం శెట్టి పాలెం సర్పంచ్ య ర్రంశెట్టి నాగ ముత్యమాంబ అన్నారు. శుక్రవారం గ్రామపంచాయతీ కార్యాలయం ముందు పంచాయతీ జనరల్ బాడీ సమావేశం సర్పంచ్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఇంటింటికి వెళ్లి ఎవరికి ఏ అనారోగ్య సమస్యలు ఉన్నాయో తెలుసుకుని వారికి అవసరమైన మందులు ప్రభుత్వం ద్వారా సరఫరా చేయటం గర్వించదగ్గ విషయమన్నారు. ఈ సందర్భంగా ఆయుష్మాన్ భారత్, ఆరోగ్యశ్రీ కార్డులు లబ్ధిదారులకు అందించారు. ఈ కార్డు వలన కేంద్ర ప్రభుత్వం 5 లక్షల రూపాయలు వైద్య ఖర్చులకు ఒక సంవత్సరమునకు ప్రతి మనిషికి ఖర్చులు నిమిత్తం ఉపయో గించుకోవచ్చునని సర్పంచ్ అన్నారు. ప్రధానమంత్రి మోడీ కి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ వైస్ చైర్మన్ య ర్రం శెట్టి బాబులు,వైస్ సర్పంచ్ తెల్లగాంశెట్టి శ్రీదేవి వాసు,పిట్ట రామారావు,సెక్రటరీ రఘురాం పంచాయతీ సిబ్బంది పాల్గొన్నారు.

# జగనన్న ఆరోగ్య సురక్ష ప్రత్యేకాధికారి శశిభూషణ్ కుమార్ రాక

**– నిర్వహణ ఏర్పాట్లను తెలిపిన జిల్లా కలెక్టర్**



**ఏలూరు, మేజర్ న్యూస్ :** జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం అమలు తీరును పర్యవేక్షించేందుకు ఏలురు జిల్లాకు ప్రత్యేకాధికారిగా నియమించిన రాష్ట్ర జలవనరుల శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి శశిభూషణ్ కుమార్ శుక్రవారం ఏలూరు వచ్చారు. ఈ సందర్భంగా జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహణ ఏర్పాట్లను కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ ప్రత్యేకాధికారి శశిభూషణ్ కుమార్ కు వివరించారు. జగనన్న ఆరోగ్య సురక్ష నిర్వహణకు సంబంధించి ప్రవేశమార్గం నుంచి టోకెన్లు రిజిస్ట్రేషన్, స్క్రీనింగ్, వైద్యుల పరీక్షలు, మందులు పంపిణీ, క్రౌడ్ మేనేజ్ మెంట్ , జగనన్న కంటివెలుగు శిబిరం, పౌష్టికాహార శిబిరం తదితరాలకు సంబంధించి వివరాలపై ప్రత్యేకంగా రూపొందించిన మ్యాప్ ను శశిభూషణ్ కుమార్ కు చూపుతూ వాటి వివరాలను సమగ్రంగా కలెక్టర్ ప్రసన్న వెంకటేష్ తెలియజేశారు. జిల్లాలో 14 అర్బన్ హెల్త్ కేంద్రాలతోపాటు 463 రూరల్ ఆరోగ్య కేంద్రాలతో కలిసి మొత్తం 477 కేంద్రాలను జగనన్న ఆరోగ్య సురక్ష కు ప్రణాళికను రూపొందించడం జరిగిందన్నారు. వీటిపర్యవేక్షణకు తహశీల్దారు, యంపిడివోలు,మున్సిపల్ కమీషనర్లతో కూడిన 62 బృందాలను ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. 130 మంది మెడికల్ ఆఫీసర్లను , 463 కేంద్రాలకు సిహెచ్ఓలను మ్యాపింగ్ చేయడం జరిగిందన్నారు. జెఎఎస్ నిర్వహణకు 104 కు సంబంధించి 41 వాహనాలను కేటాయించడం జరిగిందన్నారు. జెఎఎస్ ఇంటింటి సర్వేకోసం 1861 మంది ఆశా వర్కర్లకు శిక్షణ అందించడం జరిగిందన్నారు. జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం తొలి రోజైనా ఈ నెల 30న శనివారం 25 గ్రామాల్లో నిర్వహించేందుకు అన్ని ఏర్పాట్లు చేశామన్నారు. జిల్లాలో జగనన్న ఆరోగ్య సురక్ష కార్యక్రమం నిర్వహణ ఏర్పాట్లపై జిల్లా ప్రత్యేకాధికారి శశిభూషణ్ కుమార్ సంతృప్తి వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమాన్ని అందరి భాగస్వామితో విజయవంతంగా నిర్వహిం చాలన్నారు.


# తపన ఫౌండేషన్ చేకేతవరంలో కుట్టు శిక్షణ కేంద్రం ప్రారంభం





**జంగారెడ్డిగూడెం, మేజర్ న్యూస్ :** తపన ఫౌండేషన్ ఆధ్వర్యంలో గ్రామీణ ప్రాంత మహిళల జీవనో పాధికి ఉపయోగపడే విధంగా కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం ఎంతో అభినంద నీయమని జంగారెడ్డిగూడెం మండలం కేతవరం సర్పంచ్ వరద వెంకట సత్యవతి అన్నారు. శుక్రవారం కేతవరం గ్రామంలో ఏర్పాటు చేసిన ఉచిత కుట్టు శిక్షణ కేంద్రాన్ని సత్యవతి చేతుల మీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా సర్పంచ్ సత్యవతి మాట్లాడుతూ తపన ఫౌండేషన్ వ్యవస్థాపకులు గారపాటి సీతారామాంజనేయ చౌదరి అనేక గ్రామాలలో ఉచిత కుట్టు కేంద్రాలను ఏర్పాటు చేసి మహిళల ఆర్థిక అభివృద్ధికి కృషి చేయడం గొప్ప విషయమని అన్నారు. తపన ఫౌండేషన్ ద్వారా 2008 నుండి పలు సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతోందని, గ్రామీణ ప్రాంత మహిళల కోసం పలు గ్రామాల్లో కుట్టు శిక్షణ కేంద్రాలు ఏర్పాటు చేయడం జరిగిందని, ప్రతి సెంటర్ లో మూడు నెలల పాటు ప్రత్యేక ట్రైనర్ ద్వారా కుట్టు శిక్షణ ఇస్తారని తపన ఫౌండేషన్ శివ గణేష్ అన్నారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ కౌలూ అమ్మిరి శివ, నరెడ్ల వెంకట సుబ్బారావు, తపన ఫౌండేషన్ ప్రతినిధి సాయి సింగ్ తివారి, ఏసుబాబు, భాస్కర్, పలువురు గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

# మేరిమట్టి - మేరాదేశ్ ర్యాలీ





**ద్వారకాతిరుమల,మేజర్ న్యూస్:** మండలంలోని పంగిడిగూడెం హైస్కూల్లో మేరిమటి మేరిదేశ్ (నా భూమి నా దేశం) కార్యక్రమాన్ని శుక్రవారం ఉదయం హెచ్ఎం పి. సురేష్ ఆధ్వర్యంలో ఘనంగా నిర్వహించారు. విద్యార్థులు దేశ నాయకుల చిత్రపటాలు, జాతీయ జెండాలు, అమృత కలశం చేత బూని జై జవాన్ జై కిసాన్ "నాభూమి నాదేశం"నినాదాలతో గ్రామ వీధులలో ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు పెద్దిరాజు, శారద, రమేష్ , ప్రభాకర్ రావు, రాజేశ్వరి, నారాయణమ్మ, పాఠశాల సిబ్బంది, విద్యార్థులు పాల్గొన్నారు.

# అక్టోబర్ 24 నుంచి ద్వారకా తిరుమలలో ఆశ్వయుజ మాస బ్రహ్మోత్సవాలు



**ద్వారకాతిరుమల, మేజర్ న్యూస్:** వచ్చే నెల 24 నుంచి 29 వరకు ద్వారకా తిరుమల చిన వెంకన్న ఆశ్వయుజ మాస బ్రహ్మోత్సవాలు జరుగనున్నాయని ఆలయ ఈవో ఈవో వేంద్ర త్రినాధరావు తెలిపారు. 24న స్వామి, అమ్మవార్లను పెళ్లి కొడుకు, పెళ్లి కూతుర్లుగా అలంకరించనున్నారు. 25న ధ్వజారోహణ, 26న స్వామి వారి తిరు కళ్యాణ మహోత్సవం, 27న రథోత్సవం, 28న చక్రస్నానం, ధ్వజఅవరోహణ, మధ్యాహ్నం 1:00 గం నుంచి చంద్రగ్రహణం కారణంగా ఆలయాన్ని మూసివేయనున్నారు. 29న వసంతోత్సవం, రాత్రి ద్వాదశ కోవెల ప్రదక్షిణలు, పవళింపు సేవతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి. బ్రహ్మోత్సవాల సమయంలో స్వామివారికి ఆలయంలో జరిగే నిత్యార్జిత కళ్యాణాలు, ఆర్జిత సేవలను రద్దు చేయనున్నారు. ఈ క్రమంలోనే ద్వారకా తిరుమల చిన వెంకన్న నిత్యాన్నదాన కనీస శాశ్వత విరాళమును పెంచారు. రూ.2116 నుంచి రూ.5116కి దేవస్థానం పెంచింది.

చిన్న వెంకన్న బ్రహ్మోత్సవాలకు చంద్రగ్రహణం ఎఫెక్ట్ బ్రహ్మోత్సవాలకు చంద్రగ్రహణం ఎఫెక్ట్ పడింది. వచ్చేనెల 24 నుంచి 29 వరకు చిన వెంకన్న బ్రహ్మోత్సవాలు జరుగనుంది. 8 రోజులు జరగాల్సిన ఆశ్వీజ మాస బ్రహ్మోత్సవాలు 6 రోజులకు కుదించారు. సాధారణంగా బ్రహ్మోత్సవాలు ప్రారంభమయ్యాక 5వ రోజు పౌర్ణమి నాడు స్వామి వారి కళ్యాణం జరిపించడం ఆనవాయితీగా వస్తోంది. ఈసారి పౌర్ణమి రోజు చంద్రగ్రహణం రావడంతో ఒకరోజు ముందుగానే స్వామి వారి కళ్యాణం జరిగేలా అర్చకులు నిర్ణయం తీసుకున్నారు. 28న చంద్రగ్రహణం కారణంగా ఆలయాన్ని మూసివేయనున్నారు. 29న ఉదయం ఆలయం తెరిచి శు ద్ధి అనంతరం వసంతోత్సవం, రాత్రి పవళింపు సేవతో బ్రహ్మోత్సవాలు ముగియనున్నాయి.

# మహిళల పక్షపాతి సిఎం జగన్ : వైసిపి ఇన్‌ఛార్జి గుడాల గోపి



పాలకొల్లు, మేజర్ న్యూస్: స్థానిక వైఎస్ఆర్సిపి కార్యాలయము నందు పత్రికా సమావేశం జరిగింది. వైసీపీ నియోజకవర్గ ఇన్చార్జి గుడాల శ్రీహరి గోపాలరావు మాట్లాడుతూ పార్లమెంటులో మహిళ 33శాతం రిజర్వేషన్ బిల్లును ఆమోదం తెలపడం హర్షదాయకమని అన్నారు. అన్ని పార్టీల ఎంపీలు ఈ బిల్లుపై సముచితం వ్యక్తం చేయడం మహిళలకు మరింత గౌరవం పెంచిందని, జగన్మోహన్ రెడ్డి స్త్రీల పక్షపాతని అన్నారు. 77 సంవత్సరాల నుండి బీసీ కుల గణన చేసేందుకు ఏ ప్రభుత్వం ముందుకు రాలేదని, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ఒత్తిడి మేరకు అన్ని రాష్ట్రాల్లోనూ బీసీ కుల గణన నిర్వహించాలని కేంద్ర ప్రభుత్వం నిర్ణయం తీసుకుందని ఎమ్మెల్సీ కుడిపూడి సూర్యనారాయణ అన్నారు. శుక్రవారం పాలకొల్లు వైసిపి కార్యాలయంలో ఆయన విలేకరులతో మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు. పాలకొల్లు వైఎస్సార్సీపీ నియోజకవర్గ ఇన్చార్జ్ గుడాల గోపి తదితరులు పాల్గొన్నారు.

# ప.గో.జిల్లాలో 8,568 మందికి వాహన మిత్ర

**– రూ.8.57 కోట్ల మేర లబ్ది – జెసి రామ్ సుందర్ రెడ్డి**



**భీమవరం, మేజర్ న్యూస్ :** వైఎస్సార్ వాహన మిత్ర పథకం ఐదో విడతలో 8,568 మందికి రూ.8.57 కోట్ల మేర లబ్ధి, ఆర్థిక సాయాన్ని లబ్ధిదారులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా జాయింటు కలెక్టరు ఎస్.రామ్ సుందర్ రెడ్డి అన్నారు..శుక్రవారం విజయవాడ – విద్యాధరపురం బహిరంగ సభలో రాష్ట్ర ముఖ్యమంత్రి వై యస్ జగన్ మోహన్ రెడ్డి ఐదో విడత వైస్సార్ వాహన మిత్ర పథకం 2,75,931 మంది లబ్ధిదారులకు ఒక్కొక్కరికి రూ.10 వేల చొప్పున రూ.275.93 కోట్ల ఆర్థిక సాయాన్ని బటన్ నొక్కి లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేయడం జరిగింది. ఇప్పటివరకు రాష్ట్ర ప్రభుత్వం అందించిన ఐదు విడతలలో మొత్తం సాయం 1301913 మందికి రూ.1301.89 కోట్లు. ఈ కార్యక్రమాన్ని జిల్లా కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా జాయింటు కలెక్టర్ ఎస్.రామ్ సుందర్ రెడ్డి, సంబంధిత అధికారులు, వాహన మిత్ర లబ్ధిదారులు తిలకించారు. ఈ సందర్భంగా జిల్లా జాయింటు కలెక్టరు మాట్లాడుతూ డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఆటో, టాక్సీ, మాక్సీ క్యాబ్ ,యండియు డ్రైవర్లు నడుపుతూ జీవనం సాగించే వారికి వైఎస్సార్ వాహన మిత్ర ప్రథకం ద్వారా ప్రభుత్వం ఏటా రూ.10 వేలు ఆర్థిక సాయం అందజేయడం జరుగుతుందన్నారు. 2019 నుంచి ఇప్పటివరకు నాలుగు సార్లు ఈ సాయాన్ని లబ్ధిదారులకు అందజేయగా, ఇప్పుడు ఐదో విడత సాయాన్ని ప్రభుత్వం విడుదల చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఇంచార్చి ట్రాన్స్ పోర్టు అధికారి కె సంజయ్ కుమార్, డియల్డివో కెసిహెచ్ అప్పారావు, ట్రైనీ డిప్యూటీ కలెక్టరు కానాల సంగీత్ మాధుర్, మోటారు వెహికల్ ఇన్స్పెక్టర్ కెయస్ యన్ ప్రసాదు, చైతన్య, స్వయం కృషి, డాక్టరు బిఆర్ అంబేద్కర్ ఆటో యూనియన్ ప్రతినిధులు, డ్రైవర్లు, తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులపై సామాజిక మాధ్యమాల ప్రభావం



**ఏలూరు, మేజర్ న్యూస్ :** స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు మధ్యాహ్నం హేలాపురి లయన్స్ క్లబ్ –ఏలూరు వారి ఆధ్వర్యంలో యువతపై సామాజిక మాధ్యమాల ప్రభావం అనే అంశంపై అవగాహన సదస్సు నిర్వహించారు. కార్యక్రమానికి కళాశాల అధ్యక్షులు డాక్టర్ గుత్తా గిరిబాబు అధ్యక్షత వహించి మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక మాధ్యమాలపై అవగాహన కలిగి, వాటిని సద్వినియోగం చేసుకోవాలని,అవాంచిత సైట్స్ జోలికి వెళ్లకూడదని తెలియజేశారు.

కార్యక్రమంలో ముఖ్య అతిథి కూనం కృష్ణారావు మాట్లాడుతూ సామాజిక మాధ్యమాల ఆధారంగా జరుగుతున్న సైబర్ క్రైమ్ గురించి విద్యార్థులకు సోదాహరణంగా వివరించారు. విద్యార్థులు అనవసరమైన లింక్స్ ఓపెన్ చేయకూడదని చెప్పారు. అనంతరం సిపిడిసి సభ్యులు ఎల్ వెంకటేశ్వరరావు మాట్లాడుతూ విద్యార్థులు సామాజిక మాధ్యమాలను తమ జ్ఞాన సముపార్జన కోసం,కెరీర్ నిర్మాణం కోసం ఉపయోగించుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో హేలాపురి లయన్స్ క్లబ్ అధ్యక్షులు కెబీ రావు వివిధ విభాగాల అధ్యాపకులు డాక్టర్ ఎం రాంబాబు,ఎం కృష్ణ చైతన్య,ఎం విజయ్ కుమార్,ఎస్ పరమేశ, టీవీ దుర్గాప్రసాద్ ,పి ఆర్ కావ్య శ్రీ, ఎస్ సుశ్యలత తదితరులు పాల్గొన్నారు.